ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 3 | మార్చి | 2025 | పేజీలు: 2



## బాధిత కుటుంబానికి పరామర్శ

2

# గ్రామాల్లో పడకేసిన పాలన!



### పంచాయతీలకు నిధుల్లేక ఆగమాగం!

### అస్తవ్యస్తంగా డ్రైనేజీలు రోడ్లపై మురుగు, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం

### ఎనిమిది నెలలుగా నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం

### ప్రత్యేకాధికారుల పాలనలో పట్టించుకునే వారే కరువు

### నిధుల్లేక తూతూమంత్రంగా

ఎల్లారెడ్డి మార్చి -2 (ప్రజా జ్యోతి) పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పారిశుధ్యం అద్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. దీంతో ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో వీధుల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం, డ్రైనేజీలో మురుగు నీరు చెత్త చెదారంతో

..మిగతా 2లో



### బేడిల మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 02 నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామంలో బేడిల మైసమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఉత్సవాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.మైసమ్మ చల్లని చూపులు జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### వర్గీకరణ లోపాలను

# సవరించి అమలు చేయాలి

### ఈ నెల 4 నుంచి డప్పులతో ర్యాలీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ , అనుబంధ సంఘాల జిల్లా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ ముఖ్య

..మిగతా 2లో



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు నిర్వహించారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వరెడ్డి మాట్లాడతూ మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై,శాసనసభ స్పీకర్ గా పని చేశారని తెలిపారు. ఆయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారన్నారు. 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో మాట్లాడాలని చెప్పి,లోపలికి తీసుకెళ్లి తుపాకీతో కాల్చి చంపారని తెలిపారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయన్నారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు,ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్, ఆర్ఐ (వెల్ఫేర్) శ్రీనివాస్,పోలీస్ కార్యాలయం సిబ్బంది,సి.సి. ఆర్.బి సి.ఐ సతీష్,సిబ్బంది,సి.ఎస్బి,ఆర్.ఎస్.ఐ నిషిత్,ఐటి కోర్,పోలీస్ కంట్రోల్ రూం,సెంట్రల్ కంప్లైంట్ సెల్,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఘనంగా ఫేవరేల్ డే సెలబ్రేషన్స్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఫేరవల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు,పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు చేశారని,పదవతరగతి విద్యార్థులకు తమ మనసులోని భావాలను వ్యక్తపరిచారని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పదవ తరగతి విద్యార్థులు ఎస్సెస్సీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం శివాజీలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ నరేష్,అజీమా, కల్పనా, ఏవో నవీన్,డిన్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఎల్లారెడ్డి మార్చి -2(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందినా బెగరి లక్ష్మీ శుక్రవారం ప్రమాదవశాత్తుగా హైదరాబాద్ లో చనిపోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఆదివారం బెగరి లక్ష్మీ కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బెగరి లక్ష్మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్,ప్రకాష్, దేవరాజ్,మసాని పెట్ చిన్న సాయిలు, మెంబర్ కాశిరం,గౌతమ్, విట్ఠల్, రమేష్,శేఖర్, రమేష్ ,పోతురాజు సాయిలు, కొల్పుల కాశిరం,సాయిలు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పాలన!

మొదటి పేజీ తరువాయి...

పేరుకుపోతున్నది. ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు విజృంభిస్తున్నాయి.ఎనిమిది నెలల్లోనే గ్రామాలు అధ్వాన్నంగా అవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గత ప్రభుత్వం పల్లె, పట్టణ ప్రగతి పేరిట ప్రతినెలా నిధులు సమకూర్చి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందని పలు గ్రామల ప్రజలు తెలుపుతున్నారు.గ్రామాలకు కేంద్రం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆపలేదంటున్నారు.దాంతో రా ష్ట్రంలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకున్నాయి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు దారుణంగా మారాయి. అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటినా ఇటు రాష్ట్రం నుంచి అటు కేంద్రం నుంచి పంచాయతీలకు నిధులు రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్ సర్కారు ఎంతో ఆర్భాటంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించినప్పటికీ నయాపైసా ఇవ్వకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిపోయింది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పెరుగుతున్న పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.

### పంచాయతీ కార్యదర్శులపై భారం

సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడింది. గ్రామాల్లో తరుచూ తాగునీటి బోర్లు కాలిపోవడం, పైపులైన్ల మరమ్మతులు, గేట్‌వాల్ మార్చడం, పారిశుధ్య పనులు, వాటర్ ప్లాంట్ల మరమ్మతులు ఇలా అనేక పనులు చేయాల్సి వస్తున్నది. ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించి చేతులు దులుపుకుంది తప్ప పంచాయతీలకు నిధులు మాత్రం ఇవ్వడం లేదు. దీంతో సమస్యలపై ప్రజల నుంచి ఒత్తిడి పెరుగడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్తుండడంతో చేసేదేమీ లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి పనులు చేయాల్సి వస్తున్నది. ఇలా జిల్లాలోని ఆయా పంచాయతీల్లో సెక్రటరీలు చేసిన అప్పులు ఒక్కొక్కరివి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఉన్నట్లు సమాచారం.



# వర్గీకరణ లోపాలను సవరించి అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఎందరో మాదిగ అమరవీరుల త్యాగాల వల్లె నేటి వర్గీకరణ అనేది సమాజం గమనించిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణలో లోపాలు ఉన్నాయని వాటిని సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లు అన్ని కులాలకు పంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ డిమాండ్ కు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ జస్టిస్ షమిం అక్తర్ గడువును నెల రోజులు పెంచడం జరిగిందని, కానీ మాదిగలు ఈ సమయంలో అప్రమత్తంగా ఉండాలని మంద కృష్ణ మాదిగ ఈ నెల 4 నుంచి 10 వరకు కార్యాచరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యాచరణను తుచ తప్పకుండా అమలు చేయాలని పిలుపునిచ్చారని, మాదిగ సమాజం కొంత మంది మాదిగ ద్రోహులను గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేసే పనిలో ఉందని,జస్టిస్ షమిం అక్తర్ మాదిగ,మాదిగ ఉప కులాలకు ఇచ్చిన 9 శాతం న్యాయమే అని మాదిగలకు మోసం చేసే కుట్రకు తెరలేపిందని,దీని కోసం కొంత మంది మాదిగ ద్రోహులను చేరదీసి మాదిగల మహాత్ముడు అయిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మీద అవాకులు చెవాకులు పేలేలా ఒత్తిడి చేస్తుందని, దీనిని గమనించి మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజులలో రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ, ఎంఎంఎస్,జాతీయ నాయకులు యమున మాదిగ,గంధమల నాగభూషణం మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగరీ భూమన్నా మాదిగ,ఉపాధ్యక్షులు రొద్ద ప్రవీణ్ మాదిగ,ఆకారం రమేష్ మాదిగ, వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్‌లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విస్తృత పర్యటన



**రెంజల్, మార్చ్ 02(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని ఆదివారం రోజున బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సాటాపూర్,బోర్గం,రెంజల్, తాడిబిలోని, గ్రామాల రైతులతో ముచ్చటించారు. యాసంగిలో పండించే పంట పొలాలకు నీరు సక్రమంగా అన్ని విధాలుగా అందించడం జరుగుతుందని అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులు వర్షాకాలంలో వరి పంట వేసుకొని యసంగి కాలంలో వేరే పంటలు వేసుకుంటే రైతులకు లాభదాయకంగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, సొసైటీ చైర్మన్ మొయినుద్దీన్, మండల నాయకులు జావిదొద్దీన్,సాయిరెడ్డి,నాగభూషణ్ రెడ్డి, నితిన్, సాయిబాబా గౌడ్,వేణు,కిరణ్,రవి ,రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.